# వేగుచుక్క

VC NEWS

పీడిత ప్రజల గొంతుక...

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ శుక్రవారం 23 ఆగష్టు 2024

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:02 సంచిక: 30

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




2లో

ఇదేనా ఇందిరమ్మ పాలన..?



3లో

## ఎమ్మెల్సీ కవితకు మరోసారి అస్వస్థత

కవితను ఎయిమ్స్‌కు తరలింపు



3లో

## తక్షణమే విధుల్లోకి రండి

మీ ఆందోళనతో పేదలు నష్టపోకూడదు

మీపై అధికారులు చర్యలు తీసుకోకుండా చూస్తాం

వైద్యులకు సుప్రీంకోర్టు సూచన



# చౌకదుకాణాల్లో సన్నబియ్యం పంపిణీ

రాష్ట్రంలోని ఆహార భద్రత కార్డుదారులందరికీ సన్న బియ్యం పంపిణీ చేయాలని నిర్ణయించినట్టు పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రకటించారు.

- రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ
- గోధుమలను కూడా పంపిణీ చేసే ఆలోచన
- అధికారులతో సమీక్షలో మంత్రుల నిర్ణయం
- నెల్లికల్లు ఎత్తిపోతల పథకానికి భూసేకరణ
- అడ్డంకులు లేకుండా ముందుకు సాగాలి
- ఏప్రిల్ కల్లా భూసేకరణ పూర్తి
- అధికారులకు మంత్రి ఉత్తమ్ ఆదేశాలు

## తెలంగాణలో గ్రూప్-2 పరీక్షలకు కొత్త షెడ్యూల్

### డిసెంబర్ 15, 16 తేదీల్లో పరీక్షల నిర్వహణ

హైదరాబాద్ తెలంగాణలో గ్రూప్-2 పరీక్షలకు కొత్త షెడ్యూల్ వచ్చేసింది. డిసెంబర్ 15, 16 తేదీల్లో ఈ పరీక్షలు నిర్వహించనున్నట్లు టీజీపీఎస్సీ గురువారం ఓ ప్రకటనలో వెల్లడించింది. తొలుత ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఈ పరీక్షలు ఆగస్టు 7, 8 తేదీల్లోనే జరగాల్సి ఉంది. కానీ, డీఎస్సీ, గ్రూప్ -2 పరీక్షల మధ్య వారం రోజులు మాత్రమే వ్యవధి ఉండటంతో ఈ పరీక్షలను వాయిదా వేయాలంటూ అభ్యర్థులు ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో గ్రూప్ 2 పరీక్షలను డిసెంబర్‌కు రీషెడ్యూల్ చేస్తున్నట్లు ప్రకటించిన టీజీపీఎస్సీ.. తాజాగా పరీక్షల షెడ్యూల్‌ని విడుదల చేసింది. మొత్తం 783 గ్రూప్- 2 పోస్టులకు 5.51లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. కొత్త షెడ్యూల్ ప్రకారం.. రెండు సెషన్లలో పరీక్ష నిర్వహించనున్నారు.

ఉదయం 10గంటల నుంచి 12.30గంటల వరకు ఒక

సెషన్, మధ్యాహ్నం 3గంటల నుంచి సాయంత్రం 5.30గంటలవరకు రెండో సెషన్‌లో పరీక్షలు జరుగుతాయని టీజీపీఎస్సీ కార్యదర్శి డా.ఇ. నవీన్ నికోలస్ వెల్లడించారు. ఈ పరీక్షలు ప్రారంభానికి వారం రోజుల ముందునుంచి హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని పేర్కొన్నారు.







# 100% మాఫీ నిరూపిస్తే రాజీనామా

- సీఎం రేవంత్‌రెడ్డికి కేటీఆర్ సవాల్
- ఏ గ్రామానికైనా ఇద్దరం కలిసి వెళ్దాం.. నీ స్వగ్రామమైనా సరే, కొడంగల్ అయినా సరే
- రుణ మాఫీని రూ.49 వేల కోట్ల నుంచి రూ.7,500 కోట్లకు తెచ్చారు
- వందశాతం రుణమాఫీ నిజమైతే జర్నలిస్టులపై దాడి ఎందుకని నిలదీత

చేవెళ్ల: 'రాష్ట్రంలోని ఏ గ్రామానికైనా నీవు, నేను ఇద్దరం కలిసి వెళ్దాం.. నీ స్వగ్రామం కొండారెడ్డిపల్లి అయినా, కొడంగల్ అయినా.. సరే. రుణమాఫీ వంద శాతం జరిగిందని నిరూపిస్తే నేను అక్కడికక్కడే రాజీనామా చేసి వెళ్లిపోతా..' అని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ సీఎం రేవంత్‌రెడ్డికి సవాలు విసిరారు. సంపూర్ణ రుణమాఫీ డిమాండ్‌తో పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో మాజీ మంత్రి సబితారెడ్డి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

రూ.49 వేల కోట్ల నుంచి

రూ.7,500 కోట్లకు తెచ్చారు

'ఎన్నికలకు ముందు ఓట్ల కోసం ఎలాంటి షరతులు లేకుండా డిసెంబర్ 9 నాడే మొదటి సంతకం చేసి రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేస్తామని సోనియాగాంధీ మీద ఒట్టేసి చెప్పిన రేవంత్ అధికారంలోకి రాగానే తప్పించుకునే లెక్కలు చెబుతున్నాడు. మొదట రూ.49 వేల కోట్లు అని బ్యాంకర్ల సమావేశంలో గుర్తించిన తర్వాత.. ఏడాది కడుపు కట్టుకుని అయినా రూ.40 వేల కోట్లు బ్యాంకులకు చెల్లిస్తామని చెప్పాడు. ఆ తర్వాత కేబినెట్‌లో దానిని రూ.31 వేల కోట్లకు తగ్గించాడు. అనంతరం బడ్జెట్‌లో రూ.26 వేల కోట్లు మాత్రమే పెట్టాడు. తర్వాత కనీసం రూ.17 వేల కోట్లయినా మాఫీ అయ్యాయని అనుకుంటుండగా.. రైతుల ఖాతాల్లో రూ.7,500 కోట్లే జమయ్యాయని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు..' అని కేటీఆర్ ధ్వజమెత్తారు.

సంపూర్ణ రుణమాఫీ కాకపోతే అదే జరుగుతుంది

'రాష్ట్రంలోని 70 లక్షల మంది రైతులకు.. ఎలాంటి కొర్రీలు, కోతలు లేకుండా రూ.2 లక్షల రుణ మాఫీ వర్తింపజేసే వరకూ ప్రభుత్వాన్ని వదిలిపెట్టేది లేదు. ఎన్నికలకు ముందు చెప్పిన ఆరు గ్యారంటీలతో పాటు అదనంగా చెప్పిన 420 హామీలను సైతం అమలు చేయాలి. ఎన్నికలకు ముందు ప్రతిపక్ష నాయకుడిగా రేవంత్‌రెడ్డి పదేపదే చెప్పిన మాట లు.. 'చెట్టుకు కట్టేసి కొడతాం'.. లాగుల్లో తొండలు వదిలిపె డతాం'. సంపూర్ణ రుణమాఫీ కాకపోతే అదే జరుగుతుంది. కేసీఆర్ ఉన్నప్పుడు లేని ఆధార్ నంబర్ల తప్పులు, రేషన్ కార్డుల తప్పులు ఇప్పుడు ఎక్కడినుంచి వచ్చాయి? రుణమాఫీ ఏమైందని, రైతుబంధు డబ్బులు ఎప్పుడు ఇస్తారని.. గ్రామాల్లోకి వచ్చే కాంగ్రెస్ నేతలు, ఎమ్మెల్యేలను నిలదీయాలి..' అని కేటీఆర్ పిలుపునిచ్చారు.

100% రుణమాఫీ నిజమైతే జర్నలిస్టులపై దాడి ఎందుకు?రుణమాఫీపై సీఎం రేవంత్‌రెడ్డి స్వగ్రామమైన మహబూ బ్‌నగర్ జిల్లా కొండారెడ్డిపల్లిలో సర్వే చేసేందుకు వెళ్లిన ఇద్దరు మహిళా జర్నలిస్టులపై కాంగ్రెస్ గూండాలు దాడి చేయడం హేయమైన చర్య అని కేటీఆర్ మండిపడ్డారు. ఇందిరమ్మ రాజ్యంలో జర్నలిస్టులకు రక్షణ ఇదేనా? అని ప్రశ్నించారు. వందశాతం రుణమాఫీ నిజమైతే సర్వేకు వచ్చిన జర్నలి స్టులు విజయారెడ్డి, సరితపై రేవంత్ తొత్తులు ఎందుకు దాడి చేశారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

# జాతి సంపద దోచిపెడుతున్న మోదీ

- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధ్వజం
- అదానీతో సెబీ చైర్‌పర్సన్ కుమ్మక్కై రూ.లక్షల కోట్లు దోచుకున్నట్లు హిండెన్‌బర్గ్ నివేదిక వెల్లడించింది
- దీనిపై జేపీసీ వేయమంటే ప్రధాని పార్లమెంటు వాయిదా వేసి పారిపోయారన్న సీఎం
- ఈడీ కార్యాలయం ముందు కాంగ్రెస్ భారీ ధర్నా
- సెబీ చైర్‌పర్సన్ అక్రమాలపై జేపీసీ వేయాలని, అదానీ కుంభకోణంపై విచారణ జరపాలని డిమాండ్




హైదరాబాద్: లక్షల కోట్ల అప్పులతో దేశ ఆర్థిక వ్యవస్థను ఛిన్నాభిన్నం చేసిన ప్రధాని మోదీ పేదలకు దక్కాల్సిన జాతి సంపదను తన వాళ్లకు దోచిపెడుతున్నారని ముఖ్యమంత్రి, టీపీసీసీ అధ్యక్షుడు ఎ.రేవంత్‌రెడ్డి ఆరోపించారు. అదానీతో సెబీ చైర్‌పర్సన్ కుమ్మక్కై రూ.లక్షల కోట్లు దోచుకున్నట్లు హిండెన్‌బర్గ్ నివేదిక వెల్లడించిందని చెప్పారు. ఈ అంశంపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) వేయమంటే పార్లమెంటును నాలుగు రోజుల ముందే వాయిదా వేసి ప్రధాని పారిపోయారని మండిపడ్డారు.


'హమ్ దో.. హమారే దో' అన్నట్టుగా మోదీ, అమిత్ షాఅదానీ, అంబానీ వ్యవహారం తయారయ్యిందని తీవ్రంగా విమర్శించారు. సెబీ చైర్‌పర్సన్ అక్రమాలపై జేపీసీ వేయాలని, అదానీ కుంభ కోణంపై విచారణ జరపాలనే డిమాండ్‌తో, ఏఐసీసీ ఇచ్చిన పిలుపు మేరకు గురువారం హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ధర్నా జరిగింది. అంతకుముందు గన్‌పార్క్ వద్ద గల అమరవీరుల స్తూపం నుంచి మంత్రులు, ఇతర ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ కార్యకర్తలు ర్యాలీగా ఈడీ కార్యాలయం వరకు వచ్చారు. ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న రేవంత్‌రెడ్డి.. ప్రధానితో పాటు రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీ బీఆర్‌ఎస్‌పై నిప్పులు చెరిగారు.

ఇద్దరి చేతుల్లోకి జాతి సంపద

'అదానీని కాపాడేందుకే ప్రధాని సెబీ కుంభకోణంపై జేపీసీ వేయడం లేదు. దేశానికి రూ.183 లక్షల కోట్ల అప్పులున్నాయి. అయితే దేశాన్ని 67 ఏళ్లు పాలించిన

16 మంది ప్రధానులు చేసిన అప్పులతో పోల్చుకుంటే మోదీ ప్రధాని అయిన తరువాత చేసినవి రెండింతలు ఉన్నాయి. జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ, పీవీ నరసింహారావు వంటి ప్రధానులు దేశాన్ని వివిధ రంగాల్లో అభివృద్ధి చేశారు. కానీ మోదీ తెచ్చిన గొప్ప ప్రాజెక్టులు ఏమీలేవు. పైగా పేదలకు చెందాల్సిన జాతి సంపద ఇద్దరు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లింది. సెబీ చైర్‌పర్సన్ తక్షణమే రాజీనామా చేయాలి. లేకపోతే కేంద్రమే ఆమెను తొలగించాలి.

వేగుచుక్క
TELUGU DAILY NEWS
తెలంగాణ
2 శుక్రవారం 23 ఆగష్టు 2024



# గద్దర్ అవార్డ్స్ కమిటీ ఏర్పాటు ఛైర్మన్‌గా దర్శకుడు నర్సింగరావు

**హైదరాబాద్:** కళాకారులకు ప్రభుత్వం తరపున లభించే పురస్కారమైన నంది అవార్డ్స్ స్థానంలో గద్దర్ అవార్డ్స్ ఇవ్వడానికి నిర్ణయించిన ప్రభుత్వం కమిటీని నియమించింది. కొంతకాలంగా తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు పక్కన పెట్టేయగా.. ఇటీవల తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి.. అదే పురస్కారాన్ని పేరు మార్చి 'గద్దర్ అవార్డ్స్'పేరిట ఇకపై కళాకారులకు ఇవ్వబోతున్నట్లుగా ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే ఈ ప్రకటన వచ్చిన తర్వాత టాలీవుడ్ నుంచి సరైన స్పందన రాలేదు. మెగాస్టార్ చిరంజీవితో పాటు ఒకరిద్దరు తప్ప ఎవరూ స్పందించలేదు. దీనిపై సీఎం రేవంత్ రెడ్డి అసహనం వ్యక్తంగా చేయగా.. వెంటనే మెగాస్టార్ చిరంజీవి 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ.. టాలీవుడ్ తరపున ఫిలిం ఛాంబర్, ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ ఈ విషయమై దృష్టి సారించాలని కోరారు. చిరంజీవి కోరిక మేరకు, అలాగే సీఎం రేవంత్ రెడ్డి కామెంట్స్‌ని దృష్టిలో పెట్టుకుని.. తెలుగు చలనచిత్ర వాణిజ్య మండలి, మరియు తెలుగు చలనచిత్ర నిర్మాతల మండలి ఈ విషయంపై స్పందిస్తూ.. అధికారికంగా ఓ ప్రకటనను విడుదల చేసింది. ఆ అవార్డ్స్ విధివిధినాలపై ఎలా ముందుకు వెళ్లాలనేది ఆలోచిస్తున్నామని టాలీవుడ్ తరపున రేవంత్ రెడ్డికి సమాచారం ఇచ్చారు. ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం ఈ అవార్డుల విషయమై.. ఓ కమిటీని నియమించింది. ఈ కమిటీలో ఎవరెవరు ఉన్నారనేది కూడా అధికారికంగా ప్రకటించింది. తెలంగాణ ప్రభుత్వం నియమించిన ఈ కమిటీ.. గద్దర్ అవార్డుల లోగో, విధి విధానాలు, నియమ నిబంధనలను రెడీ చేయనుంది. ఈ అవార్డుల కమిటీకీ ఛైర్మన్‌గా బి.నర్సింగరావు, వైస్ ఛైర్మన్‌గా దిల్ రాజు ఉండగా.. కమిటీ సలహాదారులుగా కె. రాఘవేంద్రరావు, అందెశ్రీ, తమ్మారెడ్డి భరద్వాజ, అల్లు అరవింద్, గుమ్మడి వెన్నెల, తనికెళ్ల భరణి, డి.సురేష్ బాబు, చంద్రబోస్, నారాయణమూర్తి, వందేమాతరం శ్రీనివాస్, అల్లాణి శ్రీధర్, సానా యాదిరెడ్డి, హరీశ్ శంకర్, బలగం వేణు వంటివారిని సెలక్ట్ చేశారు. వీరంతా కలిసి తెలంగాణ ప్రభుత్వం ఇవ్వనున్న గద్దర్ అవార్డ్స్‌పై కూలంకషంగా చర్చించి.. తుది నిర్ణయాన్ని ప్రభుత్వానికి తెలియజేయనున్నారు. అన్నీ సక్రమంగా జరిగితే.. త్వరలోనే 'గద్దర్ అవార్డ్స్'కు సంబంధించి అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది.

# చౌకదుకాణాల్లో సన్నబియ్యం పంపిణీ

**హైదరాబాద్:** రాష్ట్ర ప్రజలకు సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. వచ్చే ఏడాది జనవరి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని రేషన్ షాపుల్లో సన్నబియ్యం పంపిణీ చేయాలని నిర్ణయించారు. సన్నబియ్యంతో పాటు సబ్సిడీ ధరలకు గోధుమలు పంపిణీ చేయడానికి రంగం సిద్ధం చేస్తున్నారు. హైదరాబాద్‌లో పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి విజిలెన్స్ కమిటీ సమావేశం గురువారం జరిగింది. రేషన్ షాపుల్లో సన్నబియ్యం పంపిణీపై అధికారులతో మంత్రి చర్చించారు. ప్రజా పంపిణీ వ్యవస్థ బియ్యం పక్కదారి పట్టకుండా రేషన్ డీలర్లను మంత్రి హెచ్చరించారు. డీలర్ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించి వారికి ప్రోత్సాహకాలు అందజేస్తుందని హామీ ఇచ్చారు. పీడీఎస్ బియ్యాన్ని పక్కదారి పట్టిస్తే సహించేది లేదని, డీలర్‌షిప్‌ను రద్దు చేయడమే కాకుండా జరిమానా కూడా విధిస్తామని హెచ్చరించారు. పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశానికి హాజరైన రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ... మధ్యాహ్న భోజన పథకం కింద సరఫరా అవుతున్న బియ్యం నాణ్యత లోపించిందని.. సరిపడా బియ్యం అందడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పందిస్తూ సమస్యలను పరిష్కరించి పాఠశాలలు, హాస్టళ్లకు సరఫరా చేస్తున్న బియ్యం నాణ్యత మెరుగుపడేలా చూడాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో అంత్యోదయ కార్డుల సంఖ్యను పెంచే అవకాశాలను పరిశీలించాలని అధికారులను కోరారు. మహాలక్ష్మి పథకానికి సంబంధించి రూ.500కే గ్యాస్ సిలిండర్లు అందజేస్తున్న విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పౌర సరఫరాల శాఖ విస్తృత ప్రచారం కల్పించాలని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు. లబ్ధిదారులందరికీ మెసేజ్‌లు పంపి ప్రచారం కల్పించాలన్నారు. చౌక ధరల దుకాణాల్లో 1,629 ఖాళీలు ఉన్న విషయంపై మంత్రి ఆరా తీశారు. వెంటనే ఆ స్థానాలను భర్తీ చేయాలని అధికారులను ఆదేశించారు. వివిధ సమస్యలపై 10 రోజుల్లో సమగ్ర నివేదిక అందజేస్తామని పౌరసరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్ మంత్రికి హామీ ఇచ్చారు.



## నెల్లికల్లు ఎత్తిపోతల పథకానికి భూసేకరణ

హైదరాబాద్: నెల్లికల్లు ఎత్తిపోతల పథకానికి భూసేకరణ ఎట్టి పరిస్థితిలలో అడ్డు కాకూడదని రాష్ట్ర నీటి పారుదల ,పౌర సరఫరాల శాఖామంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఎప్రిల్ మాసంతానికి భూసేకరణ పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. గురువారం మధ్యాహ్నం రాష్ట్ర సచివాలయంలో నెల్లికల్లు ఎత్తిపోతల పథకం పురోగతి పై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన సమిక్ష సమావేశం నిర్వహించారు. నల్లగొండ లోకసభ సభ్యుడు కుందూరు రఘువీర్ రెడ్డి,శాసనసభ్యులు కుందూరు జయదీర్ రెడ్డి ,మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి లతో పాటు ఇంజినీర్ ఇన్ చీఫ్ అనిల్ కుమార్,నల్లగొండ జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి,చీఫ్ ఇంజినీర్లు అజయ్ కుమార్,నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భూసేకరణ విషయమై రైతులతో త్వరితగతిన సంప్రదింపులు జరిపి పనులను వేగవంతం చేయాలని ఆయన అధికారులకు సూచించారు. అదే సమయంలో అటవీశాఖ భూములకు అదనంగా చెల్లించాల్సిన చెల్లింపుల విషయమై ఆయన ప్రస్తావిస్తూ అందుకు సంబంధించిన ప్రతిపాదనలము వెంటనే పూర్తి చేయాలన్నారు.౯÷ండింగ్ లో ఉన్న 23 కోట్ల విద్యుత్ బకాయిలతో పాటు పెరిగిన విద్యుత్ బకాయిల ప్రతిపాదనలు తక్షణమే పంపాలని ఆయన అధికారులకు చెప్పారు. అదే విదంగా నాగార్జునసాగర్ నియోజకవర్గ పరిధిలో కొత్తగా నిర్మించ తలపెట్టిన చెక్ డ్యామ్ నిర్మాణానికి పాలనపరమైన అనుమతులు తీసుకోవడంతో పాటు మొత్తం ఐదు చెక్ డ్యామ్ లకు తక్షణమే టెండర్ల పక్రియ పూర్తి చేయాలన్నారు.ఏ.యం.ఆర్.పి పరిధిలోని లో లెవల్ కెనాల్ లో జంగిల్ కటింగ్ వెంటనే మొదలు పెట్టాలని ఆయన చెప్పారు. దాంతో పాటుగానే యన్.యస్.పి కెనాల్ పరిధిలో ఉన్న మరమ్మతులను గుర్తించి వెంటనే పనులు మొదలు పెట్టాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

# ఇదేనా ఇందిరమ్మ పాలన..?

**హైదరాబాద్:** విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టులపై దాడి చేయడం హేయమైన చర్య అన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. ఇదేనా ఇందిరమ్మ పాలన?, మహిళా జర్నలిస్టులకే రక్షణ లేదా అని ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. రైతు రుణమాఫీ అసలు వాస్తవాలను ప్రజలకు చూపించేందుకు సీఎం సొంత ఊరు కొండారెడ్డిపల్లికి వెళ్లిన మహిళా జర్నలిస్టులు సరిత, విజయారెడ్డిపై రేవంత్ రెడ్డి అనుచరులు దాడి చేయడం హేయమైన చర్య అని మండిపడ్డారు. జర్నలిస్టులపై దాడులకు పాల్పడిన కాంగ్రెస్ గుండాలపై కేసులు నమోదు చేయాలని డీజీపీని కోరారు కేటీఆర్. మహిళా జర్నలిస్టులపై జరిగిన దాడిపై వెంటనే మహిళా కమిషన్ కూడా స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**మహిళా జర్నలిస్టులకే రక్షణ లేదా?**

**సీఎం రేవంత్ రెడ్డి సొంతగ్రామంలో మహిళా జర్నలిస్టుల దాడి**

**జర్నలిస్టులపై దాడిని ఖండించిన కేటీఆర్**



# అచ్యుతాపురం ఘటన.. మృతుల కుటుంబాలకు రూ.కోటి పరిహారం: సీఎం చంద్రబాబు

**అచ్యుతాపురం:** అచ్యుతాపురంలోని ఏపీలోని అనకాపల్లి ఫార్మా కంపెనీలో బుధవారం జరిగిన రియాక్టర్ పేలుడు ప్రమాదంలో మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. ఇప్పటిదాకా 18 మంది మృతి చెందగా దాదాపు 50 మందికి పైగా గాయలయ్యాయి. కాగా ఈ ఘటనతో ఉన్నత స్థాయి విచారణ జరపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక ఆదేశాలు జారీ చేశారు. అయితే గురువారం అనకాపల్లి దుర్ఘటన ప్రాంతాన్ని సీఎం చంద్రబాబు సందర్శించనున్నారు. ఉదయం విజయవాడ గన్నవరం విమానాశ్రయం చేరుకుని అక్కడ నుంచి అనకాపల్లికి చేరుకుని తర్వాత కారు మార్గం ద్వారా అనకాపల్లి చేరుకుంటారు. అక్కడ మృతుల కుటుంబాలను పరామర్శిస్తారు. తర్వాత ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కార్మికులను కలుసుకుంటారు. రియాక్టర్ ప్రమాద దుర్ఘటనలో మృతి చెందిన వారి కుటుంబాలకు పరిహారం ప్రకటించింది కేంద్ర ప్రభుత్వం. మృతి చెందిన వారి కుటుంబాలకు ఒక్కొక్కరికీ రూ.2 లక్షల రూపాయల పరిహారం..అలాగే ప్రమాదంలో గాయపడిన వారికి యాభై వేల రూపాయలు పరిహారం చెల్లిస్తామని ప్రధాన మంత్రి కార్యాలయ సిబ్బంది ఓ ప్రకటనలో తెలిపింది. ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ ఈ సంఘటనపై దిగ్భ్రాంతిని తెలియజేశారు. గాయపడిన క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని తెలియజేశారు. ప్రమాదానికి ముఖ్యంగా సాల్వెంట్ లీక్ కావడం వల్లే జరిగిందని




అంటున్నారు. రియాక్టర్ లో తయారయిన ప్రమాదకరమైన రసాయనాలు స్టోరేజ్ ట్యాంకులోకి మార్చే సమయంలోనే ఈ భారీ విస్ఫోటనం జరిగిందని ప్రాథమిక విచారణలో తేలింది. ఈ ఘటనలో పేలుడు దెబ్బకు ఫ్యాక్టరీ భవనం గోడలు కూలి పనిచేసే కార్మికులపై పడటంతో తీవ్రగాయాలయ్యాయి.
ఫార్మా కంపెనీలో రియాక్టర్ పేలిన ఘటనలో మృతి చెందినవారి కుటుంబాలకు విశాఖ జిల్లా కలెక్టర్ ఎక్స్ గ్రేషియా ప్రకటించారు. మృతుల కుటుంబాలకు కోటి రూపాయలు ఎక్స్ గ్రేషియా ప్రకటించిన కలెక్టర్ హరిందర్ ప్రసాద్.. క్షతగాత్రులకు కూడా పరిహారం ప్రకటిస్తామని తెలిపారు. క్షతగాత్రులకు అయిన గాయాల తీవ్రతను బట్టి ఎక్స్ గ్రేషియా ఉంటుందన్నారు. ప్రస్తుతం కొందరు చికిత్స పొందుతున్నా.. వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉందని తెలిపారు. అయితే ప్రస్తుతానికి మృతుల సంఖ్య పెరిగే అవకాశం లేదన్నారు. వారికి ఎంత పరిహారం చెల్లిస్తామన్నది త్వరలోనే చెబుతామని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా మృతులు, క్షతగాత్రులకు ఎక్స్ గ్రేషియా ప్రకటించింది. మృతి చెందిన వారి ఒక్కొక్క కుటుంబానికి రూ. 2 లక్షలు, గాయపడి వారిని రూ.50 వేలు నష్టపరిహారం అందిస్తామని పీఎంఓ %ఠ% వేదికగా వెల్లడించింది. సాల్వెంట్ లీక్ అవ్వడమే ప్రమాదానికి ప్రధాన కారణంగా తెలుస్తోంది.ఇదిలా ఉండగా.. ప్రమాదం జరిగి 20 గంటలైనా.. కంపెనీ యాజమాన్యం ఇంతవరకూ దీనిపై స్పందించలేదు. సీఎం చంద్రబాబు నాయుడు ప్రమాదంపై ఉన్నతస్థాయి విచారణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నేడు సీఎం అచ్యుతాపురంల పర్యటించనున్నారు. మృతుల కుటుంబాలను, క్షతగాత్రులను పరామర్శించి.. ప్రమాద స్థలాన్ని పరిశీలించనున్నారు. ఇప్పటివరకూ ప్రమాదంలో మృతి చెందిన వారి సంఖ్య 18కి చేరింది. పోస్టుమార్టం నిమిత్తం 12 మృతదేహాలను కేజీహెచ్ కి, 5 మృతదేహాలను అనకాపల్లికి తరలించారు. మరో 41 మంది వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు.
మృతి చెందిన వారి కుటుంబాల ఆందోళనతో కేజీహెచ్ వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. తమవారిని చూడనివ్వడం లేదని బంధువులు ఆరోపిస్తున్నారు. తమకు సరైన సమాచారం ఇవ్వడం లేదని, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు.



# జిఎస్టీతో చేనేతకు ఉరి !

భారతదేశంలో ప్రతి సంవత్సరం ఆగస్టు 7ని జాతీయ చేనేత దినోత్సవంగా జరుపుకుంటారు. చేనేత కార్మికుల ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడానికి, చేనేత పరిశ్రమను ప్రోత్సహించడానికి జాతీయ చేనేత దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఈ రంగంలో ఎక్కువ మంది నేత కార్మికులు మహిళలే కాబట్టి, వారికి మద్దతు,కృతజ్ఞతలు తెలియజేయడానికి ఈ రోజు ఒక ముఖ్యమైన అవకాశం. జాతీయ చేనేత దినోత్సవాన్ని తొలిసారిగా 2015 ఆగస్టు 7న ప్రధాని నరేంద్ర మోదీ చెన్నైలో ప్రారంభించారు. 1905లో ఇదే రోజున కోల్‌కతాలో స్వదేశీ ఉద్యమం ప్రారంభమైన నాటి జ్ఞాపకార్థం ఈ దినోత్సవాన్ని పాటించడం దీనివెనుక ఉద్దేశం. అలాగే, చేనేత ఉత్పత్తుల నాణ్యతను నిర్ధారించడానికి, 'ఇండియా హ్యాండ్లూమ్ ముద్ర' 2015లో ఈ రోజున ప్రవేశపెట్టబడింది. భారతీయ చేనేత కార్మికుల ఆదాయాన్ని పెంచడం ఈ రోజు ప్రాథమిక లక్ష్యం. జాతీయ చేనేత దినోత్సవం సవాళ్లను ఎదుర్కొనే చేనేత నేత కార్మికులకు మద్దతు ఇవ్వడానికి పౌరులందరినీ కలిసి పనిచేయాలని ప్రోత్సహిస్తుంది. 1905లో కలకత్తాలో బాలగంగాధర తిలక్, బిపిన్ చంద్ర పాల్, లాలా లజపతిరాయ్ నాయకత్వంలో ప్రారంభమైన స్వదేశీ ఉద్యమంలో స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించాలనే చారిత్రాత్మక పిలుపుని కూడా జాతీయ చేనేత దినోత్సవం గుర్తు చేస్తుంది. జాతీయ చేనేత దినోత్సవాన్ని తొలిసారిగా 2015లో ప్రధాని నరేంద్ర మోదీ నిర్వహించారు. పశ్చిమ బెంగాల్‌లో ప్రారంభమైన స్వదేశీ ఉద్యమం బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన అతి ముఖ్యమైన తిరుగుబాటు. చేనేత కార్మికులు చేతితో బట్టలు నేస్తారు.ఒక చీర నేయాలంటే ఒక నేత కుటుంబం మొత్తం నెలల తరబడి శ్రమించాల్సి వస్తుంది. చేనేత కార్మికులు కష్టపడి పనిచేసినా వారికి తగిన ప్రతిఫలం లేక ప్రాధాన్యత ఇవ్వలేదు.అందుకే చేనేత పరిశ్రమ కుల్లిపోయే స్థితికి చేరుకుంది. భారతదేశంలో ఉపయోగించే వస్త్రాల్లో 15శాతం మాత్రమే చేనేత వస్త్రాలు. అటువంటి పరిస్థితిలో, నేత కార్మికులకు ప్రాముఖ్యత, ప్రతిఫలాన్ని అందించడానికి భారత ప్రభుత్వం 2015 నుండి ప్రతి సంవత్సరం ఆగస్టు 7వ తేదీని జాతీయ చేనేత దినోత్సవంగా నిర్వహించాలని నిర్ణయించింది. వ్యవసాయం తర్వాత, చేనేత పరిశ్రమ ఆర్థిక వ్యవస్థకు ప్రధాన స్తంభాలలో ఒకటిగా పరిగణించబడుతుంది. 70శాతం భారతీయ మహిళలు నేత కార్మికులుగా తమ సేవలను అందిస్తున్నారు; కాబట్టి ఈ రంగం ఉపాధికి అతిపెద్ద చిహ్నంగా మారుతోంది. జాతీయచేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని చేనేతపై జిఎస్టీ ఎత్తేయాలన్న డిమాండ్ వస్తోంది. జిఎస్టీ వాయింపులను కేంద్రం సవరించేదాకా చర్చించాల్సిన సమయమిది. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కళ్లు తెరిచే వరకు అన్ని సందర్భాల్లోనూ చర్చించాలి. అలాగే లోక్‌సభలో సభ్యులు అన్నింటిని మించి ఇదే పెద్ద సమస్యగా చర్చకు తెరలేపాలి. జిఎస్టీ అనే పీడనుంచి ప్రజలను బయట పడేసేందుకు ఎన్‌డిఎ పక్షాలతో పాటు, ఇండియా కూటమి నేతలు కూడా పోరాడాల్సిన సమయమిది. జీవిత, ఆరోగ్య బీమా ప్రీమియంలపై వస్తు, సేవల పన్ను జిఎస్‌టి తొలగించాలన్న డిమాండ్ల వేళ ఆసక్తికర గణాంకాలను కేంద్రం పార్లమెంట్ ముందుంచింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఒక్క ఆరోగ్య బీమా ప్రీమియంలపైనే రూ.8,263 కోట్ల జీఎస్టీ రూపంలో వసూలైనట్లు కేంద్రం పార్లమెంట్‌కు తెలిపింది. ఆరోగ్య బీమా, జీవిత బీమా పాలసీలపై జీఎస్టీని తొలగించాలని ఇటీవల కేంద్రమంత్రి గడ్కరీ.. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు లేఖ రాశారు. తృణమూల్ అధినేత్రి మమతా బెనర్జీ సైతం ఇదే తరహా విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో వీటిని తొలగించా లంటూ పలు విజ్ఞప్తులు వచ్చినట్లు పంకజ్ చౌధరి వెల్లడించారు. ఈ రెండు రకాల బీమా ప్రీమియంలపై ప్రస్తుతం 18 శాతం చొప్పున జీఎస్టీ వసూలు చేస్తున్నారు. జీఎస్టీ తొలగింపుపై కేంద్రం, రాష్ట్రాలతో కూడిన జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఈ విషయం లో ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులు తఓణం కౌన్సిల్ సమావేశానికి డిమాండ్ చేయాలి. ఇకపోతే మరో వాత చేనేతపై పడుతోంది. చేనేతపై జీఎస్టీ అనాలోచిత నిర్ణయంగానే చెప్పాలి. చేనేతను ప్రోత్సహించా ల్సిన సమయంలో జిఎస్టీ వేయడం వల్ల కార్మికులకు ఉపాధి కష్టంగా మారింది. మోదీ సర్కార్ నేతన్నల కడుపుకొడుతోందని వారు మండిపడ్డారు. టెక్స్‌టైల్, చేనేత రంగాలపై కేంద్రం నిరాసక్తత చూపుతోందని తప్పుబట్టారు. జౌళి రంగానికి, చేనేత కార్మికులకు బీజేపీ సర్కార్ పైసా సాయం చేయడం లేదనే విమర్శలు ఉన్నాయి. చేనేత, జౌళి రంగాల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని గతంలో తెలంగాణ మంత్రిగా కేటీఆర్ డిమాండ్ చేశారు. చేనేతపై జీఎస్టీ రద్దు చేయాలని, టెక్స్‌టైల్‌పై జీఎస్టీ తగ్గించాలని నేతన్నలు కూడా కోరుతున్నారు. చేనేత, జౌళి రంగాల సమస్యలపై పార్లమెంట్‌లో నిలదీయాల్సి ఉంది. దీనిపై పడుతున్న భారాన్ని చర్చించాలి. వ్యవసాయం తర్వాత అత్యధిక మందికి ఉపాధి కల్పిస్తోన్న రంగం ఏదైనా ఉందంటే అది కేవలం టెక్స్ టైల్ రంగమని చెప్పుకోవాలి. దేశంలో టెక్స్ టైల్, చేనేత రంగాలకు ప్రోత్సాహం కల్పించాల్సిన అసవరం గుర్తించాలి. శుష్క వాగ్దానాలు,రిక్త హస్తాలు అన్నట్టుగా వ్యవహరిస్తున్న మోడీ సర్కార్... తెలంగాణ నేతన్నల కడుపు కొడుతోందని కాంగ్రెస్ నేతలు మండిపడ్డారు. తెలంగాణ టెక్స్ టైల్ రంగానికి సాయం చేశామంటూ ప్రధాని మోడీతో పాటు కేంద్ర మంత్రులు చెప్పేవన్నీ అబద్ధాలన్నారు. రాష్ట్ర టెక్స్ టైల్, చేనేత కార్మికులకు కేంద్ర ప్రభుత్వం నయాపైసా అదనపు సాయం చేయలేదని గతంలో కేటీఆర్ ఆరోపించారు. దేశంలోని ఎన్నో రంగాలను చేసినట్టుగానే టెక్స్ టైల్, చేనేత రంగాలను మోడీ నిర్వీర్యం చేశారన్నారు.
అందుకే చేనేతపైన జీఎస్టీ వంటి అనాలోచిత నిర్ణయాలు తీసుకున్నారన్నారు. జాతీయ చేనేత అభివృద్ధి కార్యక్రమంలో భాగంగాహ్యాండ్లూమ్ క్లస్టర్ లను ఏర్పాటు చేయాల్సిన అసవరం ఉంది. చేనేత పైన జిఎస్టీ రద్దు చేయాలి లేదా టెక్స్ టైల్స్ పైన జీఎస్టీ తగ్గించాలని డిమాండ్ చేస్తున్నారు.

వేగుచుక్క
TELUGU DAILY NEWS




శుక్రవారం 23 ఆగష్టు 2024

# సామాజిక వివాదాలు సత్వరం పరిష్కారించాలి.

**అందుకు కమ్యూనిటీ మీడియేటర్లు కృషి చేయాలి.**
**హైకోర్టు చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే.**
**వర్చువల్ విధానంలో శిక్షణ కార్యక్రమం ప్రారంభించిన సీ.జే.**
**పైలెట్ ప్రాజెక్ట్ గా నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో అమలు.**








**వేగుచుక్క న్యూస్,నిజామాబాద్, ఆగస్టు 22 :**

సామాజిక వివాదాల సత్వర పరిష్కారంలో కమ్యూనిటీ మీడియేటర్లు క్రియాశీలక పాత్ర పోషిస్తారని రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ అలోక్ అరాధే ఆకాంక్షించారు. మధ్యప్రదేశ్ లోని ఇండోర్ లో తొలిసారిగా 2021 లో కమ్యూనిటీ మీడియేటర్ వ్యవస్థను ప్రవేశపెట్టి సత్ఫలితాలు సాధించడంతో, దానిని స్ఫూర్తిగా తీసుకుని తెలంగాణ రాష్ట్రంలో తొలిసారిగా పైలట్ ప్రాజెక్ట్ కింద నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాలలో కమ్యూనిటీ మీడియేటర్ వ్యవస్థను అందుబాటులోకి తెచ్చారు. వివిధ సామాజిక వర్గాల నుండి కమ్యూనిటీ మీడియేటర్లుగా ఎంపిక చేసిన వారికి గురువారం నిజామాబాద్ జిల్లా కోర్టు సముదాయంలోని లీగల్ సర్వీసెస్ అథారిటీ సమావేశ మందిరంలో శిక్షణ తరగతులు ప్రారంభించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సమన్వయంతో రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 24 వరకు మూడు రోజుల పాటు కొనసాగనున్న ఈ శిక్షణ తరగతులను వర్చువల్ విధానం ద్వారా రాష్ట్ర హైకోర్టు చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే లాంఛనంగా ప్రారంభించగా, హైకోర్టు న్యాయమూర్తులు సుజోయ్ పాల్, కె.సురేందర్, జె.శ్రీనివాస్ రావు భాగస్వాములయ్యారు.

ఈ సందర్భంగా హైకోర్టు చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే మాట్లాడుతూ, సామాజిక వివాదాలు, కుటుంబ తగాదాలు వంటి వాటిని కమ్యూనిటీ మీడియేటర్లు (వాలంటీర్లు) మధ్యవర్తిత్వం ద్వారా ఇరు వర్గాలకు ఆమోదయోగ్యమైన రీతిలో పరిష్కరించేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. దీనివల్ల సామాజిక వివాదాలు క్షేత్రస్థాయిలోనే సత్వరం పరిష్కారమయ్యేందుకు ఆస్కారం ఉంటుందని అన్నారు. తద్వారా అనవసర ఖర్చుతో పాటు, సమయం వృధా కాకుండా అరికట్టవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. సమాజంలో శాంతి, సామరస్యం నెలకొనేందుకు కూడా ఈ వ్యవస్థ దోహదపడుతుందని అన్నారు. శిక్షణ పొందిన వాలంటీర్లు తమతమ ప్రాంతాలలో కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్లను ఏర్పాటు చేసుకుని, పరస్పరం ఆమోదయోగ్యమైన రీతిలో వివాదాల పరిష్కారానికి చొరవ చూపాలని సూచించారు. మూడు రోజుల పాటు నిర్వహించే శిక్షణ తరగతులను శ్రద్ధగా ఆకళింపు చేసుకుని, సమర్ధవంతంగా బాధ్యతలు నిర్వర్తించాలని, ప్రయోగాత్మకంగా అమలులోకి తెస్తున్న ఈ కార్యక్రమం సత్ఫలితాలు అందించేలా అంకితభావంతో కృషి చేయాలని కమ్యూనిటీ మీడియేటర్లకు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ రిసోర్స్ పర్సన్, రిటైర్డ్ సెషన్స్ జడ్జి మొహమ్మద్ షమీమ్, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ సభ్య కార్యదర్శి పంచాక్షరీ, నిజామాబాద్ జిల్లా సెషన్స్ జడ్జి సునీతా కుంచాల, కామారెడ్డి సెషన్స్ జడ్జి వి.ఆర్.ఆర్.వరప్రసాద్, నిజామాబాద్ కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ సింగేనవార్, న్యాయాధికారులు, రెండు జిల్లాలకు చెందిన కమ్యూనిటీ వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కవితకు మరోసారి అస్వస్థత

### కవితను ఎయిమ్స్‌కు తరలింపు



**న్యూఢిల్లీ:** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మరోసారి అస్వస్థతకు గురయ్యారు. గైనిక్ సమస్యతోపాటు వైరల్ జ్వరంతో బాధపడుతున్నారు. ఈ మేరకు జైలు డాక్టర్ల సిఫార్సు మేరకు వైద్య పరీక్షల నిమ్మిత్తం ఎమ్మెల్సీ కవితను తీహార్ జైలు అధికారులు ఢిల్లీ ఎయిమ్స్ ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రికి చేరుకున్న వెంటనే ఆమెకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ప్రస్తుతం ఆమెకు వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం కవిత ఆరోగ్యం నిలకడగా ఉందని, ఎలాంటి ప్రమాదం లేదని జైలు అధికారులు తెలిపారు. కాగా, కవిత గత కొంతకాలంగా గైనిక్ సమస్యతో బాధపడుతున్న విషయం తెలిసిందే. ఇటీవల జూలై 16న కూడా అస్వస్థతకు గురైంది. ప్రస్తుతం కవిత తీవ్ర జ్వరం, నీరసంతో బాధపడుతున్నట్లు వైద్యులు తెలిపారు. మళ్లీ అనారోగ్యం బారిన పడడంతో పార్టీ నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో అరెస్ట్ అయిన ఎమ్మెల్సీ కవిత గత 5 నెలలుగా జైలులోనే ఉన్నారు. అనారోగ్యం కారణంగా ఈడీ, సీబీఐ కేసుల్లో బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ కవిత దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను సుప్రీంకోర్టు ఆగస్టు 27కు వాయిదా వేసింది. అయితే బెయిల్ పిటిషన్‌పై ఈడీ కౌంటర్ దాఖలు చేయకపోవడంపై ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది.

# తక్షణమే విధుల్లోకి రండి



**న్యూఢిల్లీ:** ఆందోళన చేస్తున్న వైద్యులు విధులకు హాజరుకావాలని సూచన చేసింది సుప్రీంకోర్టు. మీ ఆందోళన కారణంగా పేదలు నష్టపోకూడదని, వెంటనే విధుల్లోకి రావాలని ఆదేశించింది. మీపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకుండా చూస్తామని సీజేఐ ధర్మాసనం స్పష్టం చేసింది.దేశవ్యాప్తంగా సంచలనం రేపిన కోల్‌కతా డాక్టర్ హత్యాచార ఘటనపై సుప్రీంకోర్టు గురువారం విచారణ చేపట్టింది. విచారణ జరువుతున్న సుప్రీంకోర్టు ధర్మాసనానికి స్టేటస్ రిపోర్ట్ దాఖలు చేసింది సీబీఐ. సీల్ కవర్‌లో రిపోర్ట్‌ను అందజేసింది. కేసు దర్యాప్తు పురోగతిని నివేదికలో ప్రస్తావించింది. ఇదిలావుండగా ఆందోళన చేస్తున్న డాక్టర్లు విధులకు హాజరుకావాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. డ్యూటీ చేస్తూనే ఆందోళన చేస్తున్నామని వైద్య సంఘాలు తెలిపాయి. విధులకు హాజరైనప్పటికీ క్యాజువల్ లీవ్ కట్ చేసి వేధిస్తున్నారని వెల్లడించాయి. తొలుత విధులకు హాజరుకావాలని సూచించింది సీజేఐ ధర్మాసనం. వైద్యులు పని చేయకపోతే ప్రజా ఆరోగ్య వ్యవస్థ ఎలా నడుస్తుందని సూటిగా ప్రశ్నించింది.ఆసుపత్రుల్లో వసతులు ఏ విధంగా ఉంటాయో తాము అర్థం చేసుకోగలమన్నారు సీజేఐ. గతంలో ఓసారి మిత్రుడ్ని చూడ్డానికి వెళ్లి ఓ రాత్రి అక్కడే పడుకున్నానని, అక్కడి పరిస్థితులను కళ్లతో చూడాల్సి వచ్చిందన్నారు. నేషనల్ టాస్క్‌ఫోర్స్‌లో రెసిడెంట్ డాక్టర్లను చేర్చాలని ఆయా సంఘాలు కోరాయి.రెసిడెంట్ డాక్టర్ల సమస్యలను నేషనల్ టాస్క్‌ఫోర్స్ వింటుందని సీజేఐ భరోసా ఇచ్చారు. కమిటీలో భాగస్వాములుగా ఉండడానికి, కమిటీ ఎదుట వాదన చెప్పడానికి తేడా ఉంటుందన్నది డాక్టర్ల తరపు న్యాయవాదుల వెల్లడించారు. ఒక్కోసారి వైద్యుల డ్యూటీ 48 గంటల పాటు ఉంటుందన్నారు. ఈ స్థితిలో వైద్యుడి మానసిక, శారీరక స్థితి ఎలా ఉంటుందో ఊహించుకోవాలన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనివేళలు, వర్కింగ్ కండిషన్‌పై ఎన్టీఎఫ్ దృష్టి సారిస్తుందన్నారు. ఎన్టీఎఫ్‌లో ఉన్న వైద్యులు ఈ స్థితిని దాటి వచ్చినవారేనని, వర్కింగ్ కండిషన్స్, ఇతర సమస్యల గురించి తెలుసన్నారు. సీబీఐ సమర్పించిన స్టేటస్ రిపోర్ట్ పరిశీలించింది సుప్రీంకోర్టు. ఘటన జరిగిన ఐదో రోజు దర్యాప్తు మా చేతికి అందిందని సొలిసిటర్ జనరల్ వెల్లడించారు. అప్పటికే చాలావరకు మార్చేశారని వివరించారు. ప్రతి ఒక్కటీ వీడియోగ్రఫీ జరిగిందని, మృతదేహానికి అంత్యక్రియలు జరిగిన తర్వాత ఎఫ్ఐఆర్ నమోదు చేశారని బెంగాల్ ప్రభుత్వం తరపు న్యాయవాది కపిల్ సిబాల్ తెలిపారు. సీనియర్ డాక్టర్లు, సహచరులు ఒత్తిడి చేయడంతో వీడియోగ్రఫీ చేశారని, అంటే అక్కడ కవరప్ ఏదో జరుగుతుందని వారంతా భావించారన్నారు.

# రాహుల్‌కు పెళ్లి అయినట్లు ఉంది

**హైదరాబాద్**: లోక్‌సభ పక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి గతంలోనే పెళ్లి అయినట్లుగా సమాచారం ఉందని మెదక్ ఎంపీ, బీజేపీ సీనియర్ నేత రఘునందన్ రావు హాట్ కామెంట్స్ చేశారు. రాహుల్ గాంధీకి పెళ్లి అయిందని బంగ్లాదేశ్ వార్తాపత్రిక బ్లిట్జ్‌లో వార్త వచ్చినట్లు ఆయన తెలిపారు. ఆ పత్రికలో రాహుల్‌తో ఉన్న అమ్మాయి ఎవరని రఘునందన్ ప్రశ్నించారు. రాహుల్ గాంధీ విదేశీ జర్నలిస్టులు రాసిన పత్రికలనే నమ్ముతారు. అందులో వార్తలు రాసే వ్యక్తి ఒక షేర్స్ బ్రోకర్. హిండెన్ బర్గ్ నమ్మిన రాహుల్ బంగ్లాదేశ్ బ్లిడ్జ్ పేపర్‌ను కూడా నమ్మాలి. ఆ పేపర్‌లో రాహుల్ గురించి స్పష్టంగా రాశారు. కాంగ్రెస్ నేతలు హిండెన్ బర్గ్‌ను నమ్మితే నేను బ్లిట్జ్‌ను నమ్ముతా. అందులో ప్రచురితమైన ఫొటోలో రాహుల్‌తో ఉన్న అమ్మాయిలు ఎవరు?

రాహుల్ పెళ్లి చేసుకున్నారా? లివింగ్ రిలేషన్‌షిప్‌లో ఉన్నారా అనేది తేలాలి. సీఎం రేవంత్.. రాహుల్ అపాయింట్మెంట్ ఇప్పిస్తే నేను ఢిల్లీకి వెళ్లి రాహుల్‌కి బ్లిట్జ్ పేపర్ చూపిస్తానని అన్నారు. అదానీ తప్పుడు వ్యక్తి అయితే ఆయనతో ఒప్పందాలు ఎందుకు చేసుకున్నారు? సెబీ ఛైర్మన్ అయితే షేర్స్ కొనకూడదా? హిండెన్ బర్గ్ విడుదల చేసిన రిపోర్ట్‌ని పరిశీలించిన సుప్రీం కోర్టు ఎక్కడా అవకతవకలు జరగలేదని తీర్పు ఇచ్చింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ముఖ్యమంత్రులు అదానీతో ఒప్పందాలు చేసుకుంటారు. కానీ వాళ్ళ పార్టీ నేతలు మాత్రం అదానీ వ్యాపారాన్ని ప్రశ్నిస్తారు.

# బేషరతుగా రైతు రుణమాఫీ జరగాలి

**రుణమాఫీపై కాంగ్రెస్ ప్రభుత్వ దొంగ మాటలు**

**చేర్యాలలో ధర్నాకు దిగిన ఎమ్మెల్యే పల్లా**




**జనగాం:** రైతుల రుణమాఫీ విషయమై బీఆర్ఎస్ ధర్నాలు చేస్తోంది. రైతులకు షరతులు లేకుండా పంట రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ చేర్యాల మండల కేంద్రంలో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో చేర్యాల, మద్దూర్, కొమురవెల్లి, దూల్మిట్ట మండలాల బీఆర్ఎస్ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లా రాజేశ్వరరెడ్డి మాట్లాడుతూ.. రుణమాఫీపై కాంగ్రెస్ ప్రభుత్వ దొంగ మాటలను గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులే నమ్మని పరిస్థితి ఉందన్నారు. ఎన్నికల ముందు 2లక్షల రుణమాఫీ చేస్తామని రాహుల్ గాంధీ,ప్రియాంక గాంధీతో పలు సభల్లో హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. కేసీఆర్ 1లక్ష రూపాయలే రుణమాఫీ చేస్తే.. 18వేల కోట్ల రూపాయలు ఖర్చు అయ్యాయని... కాంగ్రెస్ ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీ చేస్తే 18వేల కోట్లు ఖర్చు కూడా కాలేదని పల్లా రాజేశ్వరరెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు కొండంత అని.. అమలు చేస్తున్నవి రవ్వంత అని ఎద్దేవా చేశారు.. పూటకో మాట చెబుతూ ప్రజలకు ఇచ్చిన హామీలు గాలికి వదిలేశారని విమర్శించారు. నేటికీ హరీష్ రాజీనామాపై ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నారని... దేవుళ్ళ సాక్షిగా ప్రమాణాలు చేసి దేవుళ్లను సైతం మోసం చేసిన చరిత్ర రేవంత్ రెడ్డికి దక్కుతుందన్నారు. మొదట రుణమాఫీకి 48వేల కోట్లు ఖర్చు అవుతాయని చెప్పి.. మరోసారి 31వేల కోట్లు చేస్తున్నాం అని చెప్పి.. 17వేల కోట్ల రుణమాఫీ చేసినం అని గొప్పలు చెప్పుకుంటున్నారని పల్లా రాజేశ్వర రెడ్డి పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు పక్కనబెట్టి తిట్ల పురాణం అందుకున్నారని విమర్శించారు. భట్టి విక్రమార్క బ్యాంకర్లతో జరిపిన మీటింగులో 17వేల కోట్లు బ్యాంకులకు పంపిస్తే కేవలం 7500 కోట్లు రుణమాఫీ చేసినం అని చెబుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలకు రుణమాఫీ చేసేందుకు అడ్డురాని ఆంక్షలు సన్నకారు రైతులకు రుణమాఫీ చేసేందుకు అడ్డు వస్తున్నాయా? అని నిలదీశారు. ఉాష్ట్ర వ్యాప్తంగా ఏ గ్రామంలోనూ 30శాతంకి పైగా రుణమాఫీ కాలేదన్నారు. ఏ గ్రామంలోనైన కనీసం 60శాతం పైన రుణమాఫీ జరిగిందని నిరూపిస్తే ఏ సవాల్ కైనా సిద్ధమేనన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి, అధికారులకు ఏం రోగం వచ్చిందని జనగామ నియోజకవర్గంలోని ఏ ఒక్క చెరువును నింపడం లేదని పల్లా రాజేశ్వరరెడ్డి ప్రశ్నించారు.

చెరువుల్లో నీరు లేక నార్లు ఎండిపోయి రైతన్నలు అరగోసలు పడుతున్నా ప్రభుత్వానికి సిగ్గు అనిపిస్తలేదన్నారు. అధికారులకు రెండు రోజుల టైం ఇస్తున్నామని.. రెండు రోజుల్లో చెరువులు నింపకపోతే రైతులతో కలిసి ప్రభుత్వ కార్యాలయాలు ముట్టడించి చెరువులను నింపుకుంటామన్నారు. తమ ప్రభుత్వ హయాంలో ఒకటే పంట సాగు చేసే పోడు రైతులకు సైతం రెండు పంటలకు రైతు బంధు ఇచ్చామని పేర్కొన్నారు. ట్యాక్స్ పేయర్ల పేరుతో రైతు బంధు వేయకుండా రైతులను మోసం చేస్తున్నారని పేర్కొన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో రైతులను రాజులుగా చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను బిచ్చగాళ్లను చేస్తోందని పల్లా రాజేశ్వరరెడ్డి విమర్శించారు.

# ఏపీ గ్రూప్ - 1 మెయిన్స్ రాత పరీక్షలు వాయిదా




**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలు వాయిదా పడ్డాయి. గత కొంత కాలంగా అభ్యర్థులు మెయిన్స్‌కు 1:100 నిష్పత్తిలో ఎంపిక చేయాలని డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో గ్రూప్ 1 పరీక్షలు వాయిదా పడినట్లు తెలుస్తుంది. దీంతో నోటిఫికేషన్ నంబరు:12/2023లు వాయిదా వేసినట్లు ఏపీపీఎస్సీ ప్రకటించింది. తొలుత నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం సెప్టెంబర్ 2 నుంచి 9 వరకు పరీక్షలు జరగాల్సి ఉంది. పరీక్ష సమీపిస్తున్న తరుణంలో అభ్యర్థులు ఆందోళనలు ఎక్కువయ్యాయి. ఏపీపీఎస్సీ గ్రూప్ 2, గ్రూప్ 1 పరీక్షలకు మధ్య మూడు వారాలే వ్యత్యాసం ఉండటం మరో కారణం. ఈ క్రమంలో అభ్యర్థుల విజ్ఞప్తుల మేరకు వాయిదా వేస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యదర్శి ప్రదీప్‌కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. పరీక్ష నిర్వహించేందుకు కొత్త తేదీలు త్వరలోనే ప్రకటిస్తామని పేర్కొన్నారు. ఈ ఏడాది మార్చి 17వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా18 జిల్లాల్లో 301 పరీక్ష కేంద్రాల్లో ఏపీపీఎస్సీ గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించిన సంగతి తెలిసిందే. ఫలితాలు ఏప్రిల్ 12వ తేదీన విడుదలయ్యాయి. గ్రూప్ 1 పరీక్షకు మొత్తం 1,48,881 మంది అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోగా.. వీరిలో 91,463 మంది పరీక్ష రాశారు. అయితే ఫలితాల్లో మాత్రం 1:50 చొప్పున 4,496 మంది అభ్యర్థులు మాత్రమే మెయిన్స్ రాసేందుకు అనుమతించారు. దీంతో 1:100 నిష్పత్తిలో మెయిన్స్‌కు ఎంపిక చేయాలని గత కొంతకాలంగా అభ్యర్థులతో పాటు నేతలు డిమాండ్ చేయసాగారు. కాగా మొత్తం 81 గ్రూప్ 1 పోస్టుల భర్తీకి ఈ నియామక ప్రక్రియ కొనసాగుతున్న సంగతి తెలిసిందే. సెప్టెంబర్ నెలలో మెయిన్స్ పరీక్షలను నిర్వహించేందుకు ముందుగా నిర్ణయించినా%౫% తాజాగా మెయిన్స్ వాయిదా వేసింది. ప్రిలిమ్స్ లో అర్హత సాధించిన వారే మెయిన్స్ రాయాల్సి ఉంటుంది. ఏపీపీఎస్సీ గ్రూప్-1 మెయిన్స్ లో రెండు క్వాలిఫైయింగ్ పేపర్లతో పాటు ఐదు మెరిట్ పేపర్లతో కలిపి మొత్తం 7 పేపర్లకు పరీక్ష ఉంటుంది. క్వాలిఫైయింగ్ పేపర్లలో ఇంగ్లీష్, తెలుగు ఉంటాయి. ఒక్కో పేపర్ 150 మార్కులకు నిర్వహిస్తారు. పేపర్ 1 జనరల్ ఎస్సేలు ఉంటాయి. మొత్తం 150 మార్కులకు ఎగ్జామ్ ఉంటుంది. రెండో పేపర్ భారత దేశ చరిత్రకు, మూడో పేపర్ భారత రాజ్యంగం, గవర్నెర్స్‌కు, నాల్గో పేపర్ ఆర్థిక వ్యవస్థకు, ఐదో పేపర్ సైన్స్ అండ్ టెక్నాలజీకి ఉంటుంది. ఒక్కో పేపర్‌కు 150 మార్కులు కేటాయిస్తారు. ఇంగ్లీష్ , తెలుగు పేపర్లలో తప్పనిసరిగా క్వాలిఫై కావాల్సి ఉంటుంది. మిగతా ఐదు పేపర్లలో వచ్చిన మార్కుల ఆధారంతా మెరిట్ లిస్ట్ తీస్తారు.

# ఓవర్ నైట్‌లో బ్యూటీ తలరాతే మారిపోయింది

ఇమాన్వీ ఇస్మాయిల్... మొన్నటి వరకు ఈ పేరు పెద్దగా ఎవరికీ పరిచయం లేదు. అయితే ఒక్క ఫొటోతో ఈ బ్యూటీ తలరాతే మారిపోయింది. ఓవర్ నైట్‌లో క్రేజీ హీరోయిన్‌గా మారిపోయింది. ప్రభాస్, హనురాఘవపూడి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న సినిమాలో ప్రభాస్‌కు జోడిగా.. ఇమాన్వీ ఇస్మాయిల్ నటిస్తోన్న విషయం తెలిసిందే. అప్పటి వరకు కేవలం యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్‌లకు మాత్రమే పరిమితమైన ఈ బ్యూటీపై ఒక్కసారిగా ఇండస్ట్రీ దృష్టి పడింది. సీతారామం చిత్రంతో మృణాల్‌ను తెలుగు ప్రేక్షకులకు పరిచయం చేసిన హను రాఘవపూడి, ఇప్పుడు మరో బ్యూటీని ఇండస్ట్రీకి పరిచయం చేస్తున్నాడు. ఇటీవల సినిమా పూజా కార్యక్రమంలో ప్రభాస్‌తో దిగిన ఫొటోతో ఇమాన్వీ ఒక్కసారిగా ట్రెండింగ్‌లోకి వచ్చింది. ఒక్కసారిగా ఇన్‌స్టాగ్రామ్‌లో ఈ బ్యూటీ ఫాలోవర్ల సంఖ్య ఏకంగా లక్ష మంది ఫాలోవర్లు పెరిగిపోయారు. దీంతో ఇప్పుడు ఎక్కడ చూసినా ఈ బ్యూటీ గురించే చర్చ నడుస్తోంది. ఇంకా సినిమా షూటింగ్ కూడా ప్రాంరభమవ్వకముందే ఇమాన్వీకి ఆఫర్లు క్యూ కడుతున్నాయని తెలుస్తోంది. బడ నిర్మాతాలు తమ తదుపరి చిత్రాల్లో హీరోయిన్‌గా ఇమాన్వీని తీసుకోవడానికి అప్పుడే ప్రయత్నాలు ముమ్మరం చేశారని తెలుస్తోంది. అయితే ప్రభాస్‌తో సినిమా పూర్తయ్యేంత వరకు మరో సినిమాకు అంగీకరిచకూడదని దర్శకుడు హను రాఘవపూడి ఒక కండిషన్ పెట్టాడని సమాచారం. అంతేకాకుండా మైత్రీ మూవీ మేకర్స్ వరుసగా మూడు సినిమాలు తమ ప్రొడక్షన్ హౌజ్‌లోనే చేసేలా అగ్రిమెంట్ చేసుకున్నారని కూడా వార్తలు వస్తున్నాయి.






## 'మారుతి నగర్ సుబ్రహ్మణ్యం'.. సరైన టైమ్ లో బూస్ట్ ఇచ్చిన బన్నీ

ఆగస్టు నెలలో వచ్చిన చిన్న చిత్రాలకు బాక్సాఫీస్ వద్ద మంచి కలెక్షన్లు అందుతున్నాయి. ఈ నెల ప్రారంభంలో వచ్చిన 'అయ్' మరియు 'కమిటీ కుర్రోళ్ళు' చిన్న చిత్రాలుగా విడుదలై ప్రేక్షకులను ఆకట్టుకొని మంచి హిట్స్ గా నిలిచాయి. ఇప్పుడు అదే ట్రాక్ లో రాబోతున్న సినిమా 'మారుతి నగర్ సుబ్రహ్మణ్యం'. ఇది మరొక కామెడీ ఎంటర్టైనర్ కావడంతో మంచి అంచనాలను ఏర్పరచుకుంది. ముఖ్యంగా రావు రమేష్ ప్రధాన పాత్రలో నటించిన ఈ చిత్రంపై హైప్ పెరగడానికి మరో కారణం అల్లు అర్జున్ సపోర్ట్. ఈ చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు బన్నీ హాజరై తన సపోర్ట్ ప్రకటించడమే కాకుండా, తన స్పీచ్ తో మరింత ఉత్సాహాన్ని పెంచాడు. అల్లు అర్జున్ ఈ వేడుకలో చేసిన ఉపన్యాసం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇష్టమైన వారి కోసం తాను ఎప్పటికప్పుడు ముందుకొస్తానని చెప్పిన బన్నీ, రావు రమేష్ సహా ఈ చిత్రానికి సంబంధించిన నటీనటులు, సాంకేతిక నిపుణులను ప్రశంసించడం ప్రధాన ఆకర్షణగా నిలిచింది. బన్నీ ఇచ్చిన స్పీచ్ సోషల్ మీడియాలో ఎందరో ఫ్యాన్స్ ను ఆకర్షిస్తోంది. ముఖ్యంగా 'మారుతి నగర్ సుబ్రహ్మణ్యం' పై ఈ ప్రసంగం మరింత ఆసక్తి కలిగించిందని చెప్పవచ్చు. ట్రైలర్ ద్వారా ఇప్పటికే ఈ సినిమాపై పాజిటివ్ వైబ్రేషన్స్ క్రియేట్ అయ్యాయి. రావు రమేష్ ప్రధాన పాత్రలో నటించిన ఈ చిత్రం ఒక కామెడీ మూవీగా రూపొందింది. రావు రమేష్ అకౌంట్ లో అకస్మాత్తుగా డబ్బులు క్రెడిట్ అవడం, ఆ పరిణామాల చుట్టూ కథ నడవడం ఆసక్తికరంగా ఉంటుందట. ఇందులో కామెడీ ఎలిమెంట్స్ చాలా బాగున్నాయని ట్రైలర్ తో ఒక నమ్మకాన్ని కలిగించారు. ఇటీవల కాలంలో తెలుగు ప్రేక్షకులు ఇలాంటి కామెడీ చిత్రాలకు మంచి సపోర్ట్ అందిస్తున్నారు. దీంతో, 'మారుతి నగర్ సుబ్రహ్మణ్యం' కూడా అదే లైన్లో విజయం సాధించవచ్చని అనిపిస్తోంది. ఈ సినిమా లక్ష్మణ్ కార్య దర్శకత్వంలో రూపొందింది. బుజ్జి రాయుడు పెంట్యాల, మోహన్ కార్య కలిసి నిర్మించిన ఈ చిత్రాన్ని పీబీఆర్ సినిమాస్, లోకమాత్రే సినిమాటిక్స్ నిర్మాణ సంస్థలు సంయుక్తంగా సమర్పిస్తున్నాయి. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ఈ సినిమాను థియేట్రికల్ హక్కులను కొనుగోలు చేసి గ్రాండ్ గా విడుదల చేయడానికి సిద్ధమయ్యారు. తబితా సుకుమార్ సమర్పణలో తొలి చిత్రంగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడం విశేషం.

## చీరలో మిల్కీ బ్యూటీ గ్లామర్ బ్లాస్ట్




స్టార్ హీరోయిన్ తమన్నా సౌత్ మరియు బాలీవుడ్ పరిశ్రమల్లో మంచి క్రేజ్ ని సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. కథానాయికగా ఎన్నో సక్సెస్‌ఫుల్ సినిమాలు చేసిన ఆమె గత కొంతకాలంగా స్పెషల్ సాంగ్స్ తోనూ ప్రేక్షకులను అలరిస్తోంది. తనకు ఉన్న గ్రేస్‌ఫుల్ డ్యాన్స్ స్కిల్స్ తో ఏ సినిమాలో ఐటెం సాంగ్ చేసినా, సినిమా హిట్ అయ్యే అవకాశం పెరుగుతుందని అనిపిస్తుంటుంది.కెరీర్ మొదట్లోనే, బెల్లంకొండ శ్రీనివాస్ హీరోగా నటించిన 'అల్లుడు శీను' చిత్రంలోని "లబ్బర్ బొమ్మ" పాటలో తన డ్యాన్స్ తో ప్రేక్షకులను ఎట్రాక్ట్ చేసింది. తర్వాత "జై లవకుశ", "గని", "స్పీడున్నోడు" వంటి చిత్రాలలో చేసిన స్పెషల్ సాంగ్స్ కూడా ప్రేక్షకులను విపరీతంగా ఆకర్షించాయి. అయితే, ఆ మధ్య విడుదలైన సూపర్ స్టార్ రజినీకాంత్ "జైలర్" సినిమాలోని "నువ్వు కావాలయ్యా" పాటలో తమన్నా గ్లామర్ షోతో మరోసారి తన ప్రత్యేకతను చూపించింది. ఈ పాటకు వచ్చిన సక్సెస్ సినిమాకు ముందస్తు హైప్ ను పెంచడంలో కీలక పాత్ర పోషించింది. అంతే కాదు, తమన్నా పెంచిన గ్లామర్ డోస్ వల్ల పాట ట్రెండింగ్ లో నిలిచింది. తాజాగా తమన్నా మరో స్పెషల్ సాంగ్ తో సందడి చేసిన విషయం తెలిసిందే. ఈసారి బాలీవుడ్ లో స్త్రీ 2 మూవీలో "ఆజ్ కా రాత్" అనే స్పెషల్ సాంగ్ లో చిందులేసింది. 2018లో విడుదలైన 'స్త్రీ' మూవీలో నోరా ఫతేహి ఐటెం సాంగ్ చేస్తే, ఇప్పుడు సీక్వెల్ లో తమన్నా గ్లామర్ తో అదరగొట్టింది. ఇక సోషల్ మీడియాలో కూడా అమ్మడు తన గ్లామర్ తో ట్రెండ్ అవుతోంది. రీసెంట్ గా ఫొటో షూట్ లో అమ్మడు చీరలో మాయ చేసేసింది. ఒక స్టిల్ లో చీరకొంగు పై అలా నీళ్ళు చల్లుతూ కనిపించింది. గతంలో ఎన్నోసార్లు గ్లామర్ స్టిల్స్ ఇచ్చిన అమ్మడు ఈ రేంజ్ లో మ్యాజిక్ చేయలేదని కొందరు పాజిటివ్ గా రియాక్ట్ అవుతున్నారు. ప్రస్తుతం తమన్నా పలు చిత్రాలలో నటిస్తూ, స్పెషల్ సాంగ్స్ తోనూ దూసుకెళ్తోంది. అయితే, గ్లామర్ సాంగ్స్ కన్నా కొత్త కథాంశాలున్న చిత్రాల్లో నటనకు ప్రాధాన్యత ఇస్తే, ఆమె కెరీర్ మరింత మెరుగ్గా ఉంటుందని అభిప్రాయపడుతున్నారు.

## మంచి ఛాన్స్ వదులుకున్న అల్లు అర్జున్..!



అల్లు అర్జున్ ఏదైనా ఈవెంట్ కి పాల్గొంటే చాలు ఆయన ఏం మాట్లాడతాడో అని ఆసక్తి మొదలైంది. ముఖ్యంగా మెగా వర్సెస్ అల్లు అంటూ ఫ్యాన్స్ మధ్య జరుగుతున్న ఈ గొడవల గురించి ఆయన ఏదైనా స్పందిస్తారా అని ఎదురుచూస్తారు. లేటెస్ట్ గా సుకుమార్ వైఫ్ తబిత సమర్పణలో రావు రమేష్ లీడ్ రోల్ లో తెరకెక్కిన మారుతి నగర్ సుబ్రమణ్యం ప్రీ రిలీజ్ ఈవెంట్ కు అల్లు అర్జున్ గెస్ట్ గా వచ్చాడు. తను మైక్ అందుకున్న ప్రతిసారీ తన ఆర్మీ గురించి చెప్పడం కామనే. ఈసారి కూడా స్పీచ్ లో తన ఫ్యాన్స్ ని బంగారం అంటూ వారిని ఖుషి చేశాడు అల్లు అర్జున్. ఐతే ఈ ఈవెంట్ లో అల్లు అర్జున్ ఒక గొప్ప అవకాశాన్ని వదులుకున్నాడని చెప్పొచ్చు. అదెలా అంటే ఎలాగు ఈవెంట్ సొంత వాళ్లదే అన్నట్టు కాబట్టి ఈవెంట్ లో నేడు జరుపుకునే మెగాస్టార్ చిరంజీవి బర్త్ డే గురించి ప్రస్తావించి ఒక మెగా విష్ అందిస్తే సరిపోయేది. అల్లు అర్జున్ ఎంత పెద్ద స్టార్ అయినా చిరంజీవికి అభిమానే కాబట్టి మెగా ఫ్యాన్స్ అతన్ని ఎటాక్ చేయడం గురించి ఆలోచించే వారు. అలా కాకుండా ఈవెంట్ లో హీరోలను చూసి హీరో అయిన వాళ్లు ఉన్నారు. కానీ ఫ్యాన్స్ ని చూసి హీరో అయ్యానంటూ అల్లు అర్జున్ చెప్పుకొచ్చాడు. అంతేకాదు తన ఫ్రెండ్స్ కోసం తాను నిలబడతానని.. వారి కోసం ఎక్కడికైనా వెళ్తానని చెప్పాడు. అంటే ఇన్ డైరెక్ట్ గా అల్లు అర్జున్ తన స్నేహితుడు వైసీపీ నేత శిల్పా రవి కోసం వెళ్లడం గురించి మళ్లీ చెప్పుకొచ్చాడని ఆడియన్స్ కు అర్థమైంది. అసలే సోషల్ మీడియాలో ఈ ఇష్యూపై మెగా, పవర్ ఫ్యాన్స్ అంతా గరం గరంగా ఉంటే ఇప్పుడు మళ్లీ స్నేహితుల కోసం నేను నిలబడతా అని అల్లు అర్జున్ చెప్పడంపై ఆయన ఏం చెప్పదలచుకున్నాడో అర్థమైంది. ఐతే నిన్న ఈవెంట్ లో మర్చిపోయాడా లేదా కావాలని స్కిప్ చేశాడా అన్నది పక్కన పెడితే నేడు చిరు బర్త్ డే సందర్భంగా మెగాస్టార్ చిరంజీవికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపాడు అల్లు అర్జున్. చిరు అభిమాని అన్నది నైట్ ఈవెంట్ లో గుర్తురాలేదా ఇప్పుడు గుర్తొచ్చిందా అంటూ రకరకాల కామెంట్స్ పెడుతున్నారు. ఐతే వాళ్ల మధ్య ఏం జరుగుతుంది ఏంటి అన్నది పక్కన పెడితే.. అల్లు అర్జున్ ఫ్యాన్స్ విషయంలో చేస్తున్న కామెంట్స్ మాత్రం మెగా ఫ్యాన్స్ హర్ట్ అయ్యేలా చేస్తున్నాయి. మరి ఈ గొడవకు ఫుల్ స్టాప్ ఎప్పుడు ఎవరు పెడతారన్నది చూడాలి.

## 'విశ్వంభర' పోస్టర్ వచ్చేసింది




పద్మ విభూషణ్ పురస్కార గ్రహీత, మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుగుతున్న వేళ.. ఫ్యాన్స్‌లో మరింత జోష్ నింపేందుకు విశ్వంభర ఫస్ట్‌లుక్‌ను విడుదల చేసింది యూవీ క్రియేషన్స్ సంస్థ. మెగాస్టార్ చిరంజీవి కథానాయకుడిగా ప్రముఖ నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న భారీ సోషియో ఫాంటసీ ఫిల్మ్ 'విశ్వంభర'. 'బింబిసార' విజయం తర్వాత వశిష్ఠ మల్లిడి దర్శకత్వం వహిస్తున్న చిత్రమిది. విక్రమ్, వంశీధర్ రెడ్డి, ఉప్పలపాటి ప్రమోద్ నిర్మాతలు. త్రిష, ఆషిక రంగనాథ్ ఈ సినిమాలో హీరోయిన్స్ గా నటిస్తున్నారు. ఈ రోజు చిరంజీవి బర్త్ డే సందర్భంగా, అభిమానులకు కానుకగా ఫస్ట్ లుక్ విడుదల చేశారు. ఈ పోస్టర్ చూస్తుంటే వావ్ అనిపిస్తుంది. పోస్టర్ లో చిరంజీవి త్రిశూలం పట్టుకొని ఓ భారీ కొండపై కొత్త లోకంలోకి వెళ్తున్నట్టు ఉంది. పోస్టర్ చూస్తేనే సినిమా దానికి తగ్గట్టు ఉండబోతుందని తెలుస్తుంది. ఇక మెగాస్టార్ పుట్టిన రోజున ఇలాంటి పవర్ ఫుల్ పోస్టర్ రిలీజ్ చేయడంతో ఈ పోస్టర్ వైరల్ గా మారింది. ఇక ఈ సినిమా సంక్రాంతి కానుకగా 2025 జనవరి 10 న రిలీజ్ కాబోతుంది.